నంబర్‌ప్లేట్ లేకుంటే చర్యలు తప్పవు


వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఇన్‌స్పెక్టర్ నరేష్

మలక్‌పేట: ప్రతీ వాహనానికి కచ్చితంగా నంబర్‌ప్లేట్ ఉండాలని మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్ సూచించారు. మంగళవారం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో నంబర్ ప్లేట్స్ లేని పలు ద్విచక్ర వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం వలన కలిగే నష్టాలు వివరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఐ శివశంకర్, డీఎస్సై కిరణ్‌లాల్, ఎస్సై తేజ్యా నాయక్ పాల్గొన్నారు.

చాదర్‌ఘాట్ డీఐగా శ్రీనివాసరావు



చాదర్‌ఘాట్: చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ డీఐగా శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. చాదర్‌ఘాట్ పీఎస్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు కూడా తమకు సహకారం అందించాలని ఈ సందర్భంగా శ్రీనివాసరావు కోరారు.

జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్ గెలుపుఖాయం



చాదర్‌ఘాట్: ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకునేది బీఆర్‌ఎస్ పార్టీ మాత్రమేనని హైదరాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆజం అలీ అన్నారు. మంగళవారం ఆయన జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనంతరం అజంపురాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అచేసిన అభివృద్ధి పనులు పార్టీని గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంత మందిని ఎన్ని విధాలుగా గెలుపు ప్రయత్నం చేసిన జనం నమ్మే పరిస్థితి లేదన్నారు. మంత్రులు గల్లీ లీడర్ల తరహా తిరుగుతూ ప్రలోభాలకు తెర లేపుతున్నారన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



నాగోలు: చికిత్స పొందుతున్న గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సాయిప్రకాష్‌నగర్ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తి (45) రోడ్డుపై స్పృహ లేకుండా పడిపోయినట్లు గుర్తించిన స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు 108లో ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

జువైనల్ హోం నుంచి బాలుడి పరార్

సైదాబాద్: జువైనల్ హోం నుంచి ఓ బాలుడు పరారైన ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నారాయణగూడకు చెందిన బాలుడు (16)ని సికింద్రాబాద్ ఆర్‌పీఎస్ పోలీసులు ఓ కేసులో అరెస్ట్ చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు సైదాబాద్‌లోని జువైనల్ హోంకు తరలించారు. సోమవారం సదనంలోని బాలలను సిబ్బంది అక్కడి గ్రౌండ్‌లో ఆటలాడిస్తుండగా సదరు బాలుడు గుట్టుచప్పుడు కాకుండా అక్కడి నుంచి పరారయ్యాడు.

'ఖైదీలపై వేధింపులు' అవాస్తవం

చంచల్‌గూడ: చంచల్‌గూడ జైల్లో మావోయిస్టు ఖైదీలను వేధించారని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని సూపరింటెండెంట్ నవాబు శివకుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం మావోయిస్టులను వారి న్యాయవాదులు ములాఖత్‌లో కలిసి చర్చించారన్నారు. అయితే వేధింపులకు సంబంధించి విచారణ జరపాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీపుల్స్ లాయర్ వెంకన్న ప్రెస్‌నోట్ విడుదల చేశారు.

వృద్ధురాలిపై దాడి

పలువురిపై కేసు

చంచల్‌గూడ: పెంపుడు కుక్క మూత్ర విసర్జన వివాదంగా మారిన ఘటన మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసకుంది. మాదన్నపేటలో స్థానికంగా ఉండే ఓ పోలీసు కానిస్టేబుల్ తన పెంపుడు కుక్కను వీధిలో తిప్పుతుండగా రోడ్డుపై మూత్ర విసర్జన చేయడంతో అక్కడే ఉన్న ఇంటి యజమాని వృద్ధురాలు ప్రశ్నించగా కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు వచ్చి వృద్ధురాలిపై దాడి చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారు.


పూజల్లో పాల్గొన్న చేకోలేకర్ శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్‌గౌడ్


త్రిశక్తి రాజరాజేశ్వరి టెంపుల్లో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి పూజలు

దుర్గాదేవి నమోస్తుతే

దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గం వివిధ ప్రాంతాల్లోని ఆలయాలు, మండపాల్లో ప్రతిష్టించిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.పలు మండపాల వద్ద నిర్వహిస్తున్న అన్నదాన, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆధ్యాత్మికత వెల్లివిరిస్తోంది.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


దుర్గాదేవి అలంకరణలో ప్రత్యంగిరా దేవి అమ్మవారు


చిన్నారులతో కలిసి పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ కె.అశోక్


మాతామైదాన్‌లో అమ్మవారికి సామూహిక హారతి ఇస్తున్న మహిళలు


సైదాబాద్ మండపంలో అన్నదానంలో పాల్గొన్న షేక్ అక్తర్, అశ్వాక్‌ఖాన్, మదన్‌బాబు


వనస్థలిపురం కనకదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రావినూతల శశిధర్


బీఎన్‌రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలే జగన్నాథం


మలక్‌పేట హరిహర క్షేత్రంలో..


ప్రత్యంగిరా దేవి ఆలయంలో పూజలో పాల్గొన్న దర్శకులు వంశీ పైడిపల్లి దంపతులు


ప్రత్యంగిరా దేవి ఆలయంలో పూజలో పాల్గొన్న డిప్యూటీ సీఎం కార్యదర్శి భాస్కరశర్మ


కొత్తపేట మోహన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్


చైతన్యపురిలో పూజలో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి


సాయిభవాని కాలనీలో దుర్గామాత పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కనకదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు

వనస్థలిపురం: వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లోని కనకదుర్గా దేవాలయంలో ఆలయ 17వ వార్షికోత్సవం, శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం నిర్వహించిన పూజలకు తెలంగాణ హైకోర్టు జడ్జి వాకిటి రామకృష్ణారెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బూడిద నందారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, కార్యదర్శి పద్మారెడ్డి, యుగంధర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


జడ్జి వాకిటి రామకృష్ణారెడ్డి దంపతులను సత్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

- ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ అధికార ప్రతినిధి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్ మంగళవారం కనకదుర్గ దేవాలయంను సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి ఆయనను సత్కరించారు.

బండి సంజయ్‌ని కలిసిన మలక్‌పేట నాయకులు

మలక్‌పేట: బీజేపీ భాగ్యనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, మూసారంబాగ్ అధ్యక్షుడు కొప్పుల దినేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఆ పార్టీ నాయకులు కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కరీంనగర్ వెళ్లి కలిశారు. దుర్గాష్టమి సందర్భంగా మహాశక్తి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, సురేందర్, కిరణ్‌యాదవ్, పరశురామ్‌నాయక్, వెంకటేష్ పాల్గొన్నారు.


బండి సంజయ్‌ను సన్మానిస్తున్న నాయకులు

పౌర హక్కులపై అవగాహన సదస్సు


సదస్సుకు హాజరైన అధికారులు, నాయకులు

మలక్‌పేట: సైదాబాద్ మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మూసారంబాగ్ డివిజన్ గడ్డిఅన్నారం రాజీవ్ కమ్యూనిటీహాల్లో ఎస్సీ, ఎస్టీలకు పౌర హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. అధికారులు చట్టాలు, హక్కులు, ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలు వారికి వివరించారు. జీహెచ్‌ఎంసీ, యూసీడీ, రెవెన్యూ, పోలీస్‌శాఖ, సివిల్ సప్లయి శాఖల నుంచి అధికారులు హాజరు కావాల్సి ఉండగా.. వీఆర్‌వో, యూడీసీ విభాగం నర్సింహా, సివిల్ సప్లయి ఇమ్రాన్, మెంబర్స్ మైలపాక రాంచందర్, ఎడవలి నర్సింహ్మా, వెంకటస్వామి, పలువురు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం సువర్ణ పుష్పార్చన, ఉత్సవ మూర్తులకు అభిషేకం, మన్యుసూక్త హోమం, గజ వాహనంపై తిరువీధి ఉత్సవం, శ్రీవారి కల్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం అశ్వ వాహనంపై తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కే.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి శ్రీధర్, సంయుక్త కోశాధికారి రామలక్ష్మి, ఆలయ కమిటి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

- వనస్థలిపురం చింతలకుంట జనప్రియహోమ్స్ కాలనీలోని గోదా పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం లక్ష్మీ సుదర్శనహవనం, తిరు కల్యాణోత్సవం, అన్నమహాప్రసాదం, బలిహరణం, ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ పీ.వీ. నర్సింహారావు, కార్యదర్శి మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.


స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

ముందస్తు సమాచారం లేకపోవడంతోనే ముంపు సమస్య

మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల


వంట సామగ్రి, నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

చాదర్‌ఘాట్: ప్రభుత్వం ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా జంట జలాశయాల నుంచి రెండు టీఎంసీల నీటిని ఒక్కసారిగా వదలడంతోనే వరద ముంపు సమస్యల తలెత్తిందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఆగ్రహం వ్యక్తం చేశారు. కమల్‌నగర్, మూసానగర్, రసూల్‌పురా, శంకర్‌నగర్ మూసీ ముంపు బాధితులకు మంగళవారం ఆయన పాత మలక్‌పేటలోని హైటెక్ ఫంక్షన్‌హాల్, ఇంపీరియల్ ఫంక్షన్ హాల్లో వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలాల మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం పోరాడే ఏకైక పార్టీ ఎంఐఎం అని వారందరికీ అండగా ఉంటుందన్నారు. ఇంత వరకు ప్రభుత్వం తరఫున బాధితులకు ఎలాంటి సహాయాన్ని అందించక పోవటం బాధాకరమన్నారు. ముంపు బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షఫీ, అబ్రార్ పాల్గొన్నారు.

చీరల పంపిణీ

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని పారిశుద్ధ్య మహిళా కార్మికులు, దేవాలయాల్లో పనిచేసే మహిళలు, ఏఎన్‌ఎస్‌లకు దసరా కానుకగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినిత్యం సమాజ సేవలో నిమగ్నమయ్యే మహిళా కార్మికులకు దసరా కానుకగా చీరలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఉపేందర్‌రెడ్డి


పల్టాన్‌లోని హరిహర క్షేత్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

త్రివేణీనగర్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



ఆర్‌కేపురంలో బతుకమ్మ ఆడుతున్న దేప సురేఖా భాస్కర్‌రెడ్డి


లక్ష్మీనగర్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

బతుకమ్మ సంబురం

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. రంగురంగుల పువ్వులతో అందంగా బతుకమ్మలను పేర్చి మహిళలు, యువతులు ఆడిపాడి సందడి చేశారు. అనంతరం సమీపంలోని కొలనుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్లబృందం


బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు


అల్కాపురిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ ఉత్సవాలు


చైతన్యపురిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బతుకమ్మ, దాండియా వేడుకల్లో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా


జడ్జెస్‌కాలనీ ఫేజ్-1లోని శివాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


అష్టలక్ష్మీ దేవాలయ ప్రాంగణంలో అష్టలక్ష్మీ మహిళా మండలి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు


జైపురి కాలనీ భాగ్య ఎన్‌క్లేవ్‌లో బతుకమ్మ ఉత్సవాల్లో మహిళలు


సాహెబ్‌నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కాస్మోపాలిటన్ కాలనీలోని కమ్యూనిటీహాల్ వద్ద..